క్లుప్తంగా

గాంధీ శాంతి పురస్కారానికి డాక్టర్ రాజు ఎంపిక

సాక్షి, భీమవరం: మహాత్మాగాంధీ 154వ జయంతిని పురస్కరించుకుని సర్వోదయ మండలి డాక్టర్ ఎంఆర్ రాజును గాంధీ పురస్కారానికి ఎంపిక చేసినట్లు సర్వోదయ మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు చెప్పారు. మండలంలోని పెదఅమిరం గ్రామానికి చెందిన ఎంఆర్ రాజు గాంధేయవాది, పద్మశ్రీ అవార్డు గ్రహీతని ప్రసాదరాజు చెప్పారు. డాక్టర్ రాజు మహాత్మా గాంధీ ట్రస్టును ఏర్పాటుచేసి గ్రామీణ ప్రాంత ప్రజలకు నాలుగు దశాబ్దాలుగా విద్య, వైద్య సేవలందిస్తున్నారన్నారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా గాంధీ శాంతి పురస్కారంతో సత్కరించనున్నట్లు తెలిపారు.

ఏఎంసీల ద్వారా రైతులకు విస్తృత సేవలు

కాళ్ల: ఏఎంసీల ద్వారా రైతులకు విస్తృత సేవలు అందించాలని తద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు కోరారు. ఉండి ఏఎంసీ నూతన కమిటీ లో పాలకోడేరు మండలం కోరుకొల్లు గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు గుండు నాగేశ్వరరావు కు స్థానం కల్పించడంపై పలువురు పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం పెదఅమిరం పార్టీ కార్యాలయంలో పీవీఎల్ నరసింహరాజును ఉండి ఏఎంసీ డైరెక్టర్‌గా ఎంపికైన గుండు నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. పీవీఎల్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు.

భీమేశ్వరస్వామి ఆలయ చైర్మన్‌గా గుర్రం హరనాథ్



డీసీసీబీ చైర్మన్ పీవీఎల్‌తో గుర్రం హరనాథ్.

ఆకివీడు: స్థానిక మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి ఆలయ నూతన కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయ కమిటీ చైర్మన్‌గా నియమితులు కానున్న గుర్రం హరనాథ్ గురువారం డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజును మర్యాద పూర్వకంగా ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా నియామక ఉత్తర్వులను తెలియజేశారు. అనంతరం హరనాథ్ మాట్లాడుతూ ఈ నెల 25న ఆలయ నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తామని వివరించారు.

పొత్తులతో వచ్చినా వైఎస్సార్ సీపీదే విజయం

భీమవరం (ప్రకాశంచౌక్): టీడీపీ, జనసేన కలిసి వచ్చిన జగనన్న విజయం తథ్యమని రాష్ట్ర సంచార జాతుల కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న అన్నారు. గురువారం భీమవరంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజమండ్రి జైలు వేదికగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ ముసుగు తీసి వారి బంధాన్ని బయటపెట్టరన్నారు. అవినీతి కేసుల్లో చంద్రబాబు నాయుడు జైలుకు వెళ్తే సొంత పుత్రుడు కన్నా దత్త పుత్రుడు పవన్ కల్యాణ్ బాగా నటిస్తున్నాడన్నారు. జనసేన, టీడీపీ, ఇతర ఏ పార్టీలు కలిసి వచ్చినా 2024 అధికారంలోకి వైఎస్సార్ సీపీ పూర్తి మెజార్టీతో విజయం సాధిస్తుందని పెండ్ర వీరన్న స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఎంసీ డైరెక్టర్ సాలా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల అందజేత

సాక్షి, భీమవరం: కెనరాబ్యాంకు 50 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా గురువారం భీమవరంలోని పీఎస్ఎం గరల్స్ హైస్కూల్ విద్యార్థులకు కెనరా విద్యాజ్యోతి సీఎస్ఆర్ పథకంలో నగదు బహుమతులు అందజేశారు. పాఠశాలలోని ఎస్సీ, ఎస్టీ బాలికల్లో గత ఏడాది ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించినట్లు బ్యాంకు చీఫ్ మేనేజర్ కాశీవిశ్వనాథ్, సీనియర్ మేనేజర్ దుర్గారావు, స్కూల్ హెచ్ఎం జె.సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పింఛన్ల అందజేత

డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

ఉండి: జగనన్న ప్రభుత్వంలో రికమండేషన్‌లు, పైరవీలు లేవు అర్హతే ప్రామాణికంగా పింఛన్‌లు, సంక్షేమ పథకాలు ఇంటి ముంగిటికి వచ్చి వాలతాయని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. మండలంలోని పెదపుల్లేరులో కొత్తగా మంజూరైన 17 పింఛన్‌లను గురువారం పీవీఎల్ పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో జల్‌జీవన్ నిధులు రూ.77 లక్షలతో చేపట్టనున్న కొత్త వాటర్‌ట్యాంక్, పైపులైన్ నిర్మాణ పనులకు పీవీఎల్ శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడి ఇంట పింఛన్‌ల ద్వారా ప్రతీ నెల రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెలుగులు నింపుతున్నారని అన్నారు. నిరుపేదలు నిశ్చింతగా బతుకుతున్నారంటే ప్రతి నెలా తప్పకుండా 1నే వలంటీర్‌ల ద్వారా పింఛన్ వచ్చి చేరడమేనని అన్నారు. కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పప్పుల రాంప్రసాద్, సర్పంచ్ కణం పార్వతి, కలిదిండి రామకృష్ణంరాజు, ఎంపీటీసీ సభ్యురాలు రాయి రావులమ్మ, కరణం వెంకటేశ్వరరావు, యడ్ల సత్యనారాయణ, కలిదిండి గణేష్‌వర్మ, కొనగాల శ్రీనివాస్, కరణం రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆకివీడులో..

ఆకివీడు: ప్రతి నెలా క్రమం తప్పకుంఠ పింఛన్ అందజేస్తుండడంతో పింఛన్‌దారుల్లో ఆనందం వెల్లివిరుస్తోందని జెడ్పీటీసీ సభ్యుడు వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను) చెప్పారు. మండలంలోని గుమ్ములూరు, చినకాపవరం గ్రామాల్లో గురువారం ఆయన నూతన ఫించన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఫించన్ మంజూరు అవుతుందని చెప్పారు. అర్హులైన వారు వలంటీర్ల ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ కఠారి జయలక్ష్మీ, సర్పంచ్ కోట అనంత లక్ష్మి, నాయకులు చిక్కాల రామాంజనేయులు(చిన్నా), కఠారి కేశవరావు, అన్నెం కృష్ణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఆకివీడు: గుమ్ములూరులో ఫించన్లను పంపిణీ చేస్తున్న వేగేశ్న వెంకట్రాజు



పాలకోడేరు: మోగల్లులో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

పాలకోడేరులో..

పాలకోడేరు: మండలంఓలని శృంగవృక్షంలో సర్పంచ్ జంగం సూరిబాబు ఆధ్వర్యంలో గురువారం కొత్తగా మంజూరై 65 మంది లబ్ధిదారులకు పింఛన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకుడు కలిదిండి బుజ్జి, సర్పంచ్ జంగం సూరిబాబు మాట్లాడుతూ గతంలో ఫించన్ కోసం ఆఫీసుల చుట్టూ ప్రతి నెలా రెండు మూడు రోజులు తిరగాల్సి వచ్చేదనీ జగనన్న పాలన 1నే ఇంటి వద్దకే తెచ్చి పింఛన్ అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కలిదిండి ఆనందరాజు, వార్డు సభ్యులు సోము దుర్గాభవాని, వడ్డీ శేషు కుమార్, సొసైటీ అధ్యక్షుడు పాలా లక్ష్మణరావు, చెలంకూరు సత్యనారాయణ, చింతపల్లి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. జగనన్న పాలనలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి అర్హులైన వారికి మంజూరు అవుతున్నాయని వైఎస్సార్ సీపీ నాయకులు మద్దుల జగన్‌మోహన్‌రావు(మాళి), కోనాల ప్రకాష్ అన్నారు. మోగల్లులో గురువారం నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పి.రిచీ, సర్పంచ్ మల్లిపూడి కృష్ణకుమారి, కాటూరి శాంతకుమారి, పెన్మత్స వెంకటలక్ష్మి, దొడ్డా విసు, బలే చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సారథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందుతున్నాయని సర్పంచ్ కేతా నాగబాబు అన్నారు. భీమవరం మండలంలోని ఎల్‌వీఎస్ పురంలో గురువారం నూతనంగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వీరవల్లి శ్రీనివాస్, కుడిపూడి సత్యనారాయణ, పెచ్చెట్టి పవన్ కుమార్, ఇళ్ల రాంబాబు, వీరవల్లి శ్రీనివాస్ (ఆర్‌బీకే చైర్మన్) పాల్గొన్నారు. తుందుర్రులో సచివాలయం వద్ద సర్పంచ్ ఆరేటి వెంకట సత్య వీరాస్వామినాయుడు (పెద్దబ్బు) చేతులు మీదుగా నూతనంగా మంజూరైన పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మద్దా పోలు రాజు, ఎంపీటీసీ సభ్యుడు జడ్డు తాతాలు పాల్గొన్నారు.

మావుళ్లమ్మ ఆలయంలో చండీహోమం



మావుళ్లమ్మ ఆలయంలో చండీహోమం నిర్వహిస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశంచౌక్): అమావాస్య సందర్భంగా గురువారం శ్రీ మావుళ్లమ్మ అమ్మవారి దేవస్థానం లో చండీహోమం నిర్వహించారు. 61 మంది భక్తులు హోమంలో పాల్గొన్నారని ఆలయ ప్రధానార్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ తెలిపారు. ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి వై.భద్రాజీ ధర్మకర్తలు ముత్యాల రామారావు, తాళ్లపూడి భాగ్యలక్ష్మి, మావూరి సుందరరావు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.1,00,116 విరాళం

శ్రీమావుళ్లమ్మవారి దేవస్థానంలో నిత్యాన్నదానానికి పట్టణానికి చెందిన వైవీ సుబ్బయ్య జ్ఞాపకార్థం భార్య వైవీ మస్తానమ్మ రూ.1,00,116 నగదు విరాళంగా అందజేశారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జునశర్మ పూజలు నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్, ఈఓ యర్రంశెట్టి భద్రాజి వీరికి శేషవస్త్రం, అమ్మవారి ప్రసాదం అందించారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

- భీమవరంలో కంపోస్ట్ యార్డ్ కల సాకారం
- తాడేరు గ్రామశివారున 6.60 ఎకరాల భూమి సేకరణ
- భూమిని పరిశీలించిన ఎమ్మెల్యే గ్రంధి

సాక్షి, భీమవరం: భీమవరం పట్టణానికి కంపోస్ట్ యార్డు సమస్య పరిష్కారమైందని ప్రతిపక్షాలు ఎన్ని ఆరోపణలు చేసినా అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్పష్టం చేశారు. భీమవరం మండలంలో తాడేరు గ్రామానికి సుదూరంగా ఏర్పాటు చేస్తున్న కంపోస్ట్ యార్డును శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడేరు గ్రామానికి చాలా సుదూరంగా కంపోస్ట్ యార్డ్ కోసం 6.60 ఎకరాల భూమిని సేకరించినట్లు చెప్పారు. దీనిలో 4 ఎకరాల అభివృద్ధిపై ప్రముఖ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సంస్థతో ఒప్పందం కుదిరిందన్నారు. మిగిలిన 2.60 ఎకరాల భూమిని అతి త్వరలోనే అభివృద్ధి చేస్తామని వివరించారు. కంపోస్ట్ యార్డుకు వెళ్లే రహదారిని రూ. 60 లక్షల వ్యయంతో నిర్మిస్తామన్నారు. పొల్యూషన్ కంట్రోల్ అనుమతి తీసుకుని కంపోస్ట్ యార్డు ఏర్పాటుకు ఎలాంటి సమస్య లేకుండా పరిష్కరిస్తామన్నారు. గతంలోనే ఈ ప్రాంతంలో కంపోస్ట్ యార్డు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు కొంతమంది స్వార్థంతో కోర్టు వరకు వెళ్లారన్నారు. భీమవరం నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న తనపై జనసేన అధినేత పవన్‌కల్యాణ్, టీడీపీ నాయకుడు నారా లోకేష్ కంపోస్ట్ యార్డ్ ఏర్పాటు చేయలేదంటూ దుష్ప్రచారం చేస్తున్నారని శ్రీనివాస్ మండిపడ్డారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడం సరికాదన్నారు. తాను గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో అనేక అభివృద్ధి పనులు పూర్తిచేశానని వాటిలో 60 ఎకరాల విస్తీర్ణంలో దాదాపు రూ.9 కోట్ల వ్యయంతో భారీ సమ్మర్‌స్టోరేజి ట్యాంకు ఏర్పాటు, పేదలకు ఇళ్ల నిర్మాణం, ఇళ్లస్థలాలకు భూమి సేకరణ వంటి మచ్చుకు మాత్రమేనన్నారు. అలాగే 10 బ్రిడ్జిలను నిర్మించామని, ప్రస్తుతం 4 పురాతన దేవాలయాలను పునర్నిర్మాణం, 100 పడకల ఆసుపత్రి, విస్సాకోడేరు లేఅవుట్‌లో పేదలకు జగనన్న కాలనీ నిర్మాణం పనులు చురుకుగా సాగుతున్నాయన్నారు. ఆసుపత్రి నిర్మాణానికి 4 ఎకరాల భూమి, ఆలయాల నిర్మాణాకు సొంత నిధులు ఉచితంగా అందజేసినట్లు ఎమ్మెల్యే శ్రీనివాస్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీ పేరిచర్ల విజయ నర్సింహరాజు, మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల, డిప్యూటీ తహసీల్దార్ గ్రంధి పవన్, నాయకులు తిరుమాని ఏడుకొండలు, నామన మహేష్, కోమటి రాంబాబు పాల్గొన్నారు.



తాడేరు శివారున కంపోస్ట్ యార్డు కోసం సేకరించిన భూమిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్



మత్స్యపురిలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

వీరవాసరం: మండలంలోని మత్స్యపురి గ్రామంలో గురువారం సీసీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా గడపగడపకు ప్రభుత్వ పాలనను చేరువ చేసేందుకే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి వలంటీర్ల, గ్రామ సచివాలయం వ్యవస్థను అమలు చేస్తున్నారని అన్నారు. రూ.6 కోట్ల నిధులతో వీరవాసరం- మత్స్యపురి నిర్మాణం, పంజావేమవరం- రాయకుదురు రహదారి, వీరవాసరం-నవుదూరు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, గూడూరి ఓంకార్, మానుకొండ ప్రదీప్, పేరిచర్ల విజయనర్సింహరాజు, పోలిశెట్టి సత్యనారాయణ, గొలగాని సత్యనారాయణ, కడలి ధర్మారావు, చినమిల్లి వెంకట్రాయుడు, గెద్దం భాస్కరరావు, నూకల కనకారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా ఆరోగ్యమే జగనన్న లక్ష్యం

ఆకివీడు: ప్రతి ఇంటా ఆరోగ్యమే సీఎం జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి చెప్పారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో రేపటి నుండి ఇంటింటా ఆరోగ్య సురక్ష కార్యక్రమం వివరాలను గురువారం విలేకరులకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ ప్రతీ ఇంటికీ వెళ్లి ఆరోగ్య విషయాల్ని ఏఎస్ఎం, ఆశా, అంగన్‌వాడీ వర్కర్లతో పాటు వలంటీర్లు తెలుసుకుంటారని చెప్పారు. అనంతరం ఈ నెల 30 నుంచి సచివాలయ క్యాంపుల్లో ప్రత్యేక నిపుణులతో వైద్యం అందజేస్తారన్నారు. నగర పంచాయతీ కమిషనర్ జి.కృష్ణమోహన్, వైస్ చైర్మన్ పుప్పాల పండు, కోఆప్షన్ సభ్యుడు ఎండీ.జక్కీ పాల్గొన్నారు.

మండలస్థాయి క్రీడాకారుల ఎంపిక

భీమవరం అర్బన్: వివిధ రంగాలకు సంబంధించి ప్రతి విద్యార్థిలోను ఏదో ఒక ప్రతిభ ఉంటుందని దానికి వెలికితీయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందని మండల విద్యాశాఖాధికారి ఆర్.శ్రీనివాస్ అన్నారు. మండలంలోని అనాకోడేరు గ్రామంలో డీఎన్నార్ జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో గురువారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో క్రీడలలో మండల స్థాయి ఎంపికలు చేశారు. ఈ సందర్భంగా మండలంలో వివిధ పాఠశాలల నుంచి వచ్చిన క్రీడాకారులను మండల స్థాయిలో ఎంపిక చేశారు. మండల విద్యాశాఖాధికారి- 2 వేంద్ర వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు బి. వెంకటేశ్వర్లు, పీసీ చైర్మన్ గూడపాటి మిల్టన్ పాల్గొన్నారు.

కోపల్లెలో..

కాళ్ల: మండలంలోని కోపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్లో స్కూల్ గేమ్స్ సెలక్షన్లు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంఈఓ జీ కనకరాజు ప్రారంభించారు. స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కె.విజయ శ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కబడ్డీ, త్రోబాల్, వాలీబాల్, టెన్నికాయిట్, అథ్లెటిక్స్ సంబంధించిన క్రీడలకు మండల స్థాయిలో క్రీడాకారులను ఎంపిక చేశారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు నియోజకవర్గ సెలక్షన్లు పాల్గొంటారని ప్రధానోపాధ్యాయులు కే సుబ్బరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె..బంగారాజు, ఉపాధ్యాయులు రామరాజు, రామ్మోహనరావు, మణికుమారి జ్యోతి పాల్గొన్నారు.

బాడీ బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులకు సత్కారం

సాక్షి, భీమవరం: జిల్లా బాడీ బిల్డర్స్ అసోసియేషన్, భీమవరం టౌన్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులను గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బాడీ బిల్డర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వాడపల్లి శ్రీనివాసరాజు మాట్లాడుతూ కోవిడ్ అనంతరం బాడీబిల్డర్స్ టోర్నమెంట్లు నిర్వహించుకునే అవకాశం లేదని అన్నారు. రానున్న రోజుల్లో జిల్లా, పట్టణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించాలని దీనికి ఆంధ్ర బాడీ బిల్డర్స్ అసోసియేషన్ పూర్తిగా సహకరిస్తుందన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షుడు డి.జానీ, అధ్యక్ష, కార్యదర్శులు కటారి రవిశంకర్, షేక్ ఖాసిం, సంయుక్త కార్యదర్శి వలవల ఫణి, పట్టణ కమిటీ కార్యదర్శి గౌతమ్, రాష్ట్ర కార్యదర్శి వాడపల్లి శ్రీనివాసరాజులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అల్లు శ్రీనివాస్, మణిదీప్, సిద్ధు, మున్న, షేక్ ఖాజీ తదితరులు పాల్గొన్నారు.



బాడీబిల్డర్స్ అసోసియేషన్ సభ్యులను సత్కరిస్తున్న దృశ్యం

కంప్యూటర్ విజన్‌తోనే పరిశోధనల విశ్లేషణ

సాక్షి, భీమవరం: బృహత్తర పరిశోధనల విశ్లేషణ కంప్యూటర్ విజన్ సహాయంతోనే జరుగుతుందని డిజిట్ఎంజి సీఈఓ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డి భరణి కుమార్ చెప్పారు. భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం కంప్యూటర్ విజన్‌పై రెండు రోజుల వర్క్ షాప్‌ను ఆయన ప్రారంభించారు. ఏఐఎంఎల్ హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ జీఎన్‌వీజీ శిరీష అధ్యక్షత జరిగిన వర్క్‌షాప్‌లో భరణికుమార్ మాట్లాడుతూ రోబోలను కూడా పని చేయించేది కూడా కంప్యూటర్ సహాయంతోనే అన్నారు. కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ కేవీ మురళీకృష్ణంరాజు, వి.చంద్రశేఖర్, కళాశాల ఉపాధ్యక్షుడు సాగి విఠల్‌రంగరాజు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఈఓపీఆర్డీగా టీవీ సారథి

వీరవాసరం: వీరవాసరం మండల ఈఓపీఆర్‌డీగా టీవీ సారథి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ముదినేపల్లి పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తూ పదోన్నతిపై వీరవాసరం మండలం ఈఓపీఆర్డీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

దొంగపిండిలో కంటి పరీక్షలు

భీమవరం అర్బన్: ఎంతోమంది గ్రామీణ ప్రాంతాలలో వయస్సు పైబడిన కొద్దీ కళ్లకు సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గ్రహించి డాక్టర్ వైఎస్సార్ అవ్వతాతల కంటి వెలుగు పథకాన్ని తీసుకువచ్చారని సద్వినియోగం చేసుకోవాలని పీహెచ్‌సీ వైద్యాధికారిని సీహెచ్ ధనలక్ష్మి అన్నారు. మండలంలోని దొంగపిండి గ్రామంలో సబ్ సెంటర్‌లో గురువారం డాక్టర్ వైఎస్సార్ అవ్వ తాతల కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. నేత్ర వైద్యుడు బి. రామకృష్ణ 172 మందిని పరీక్షించి 15 మందికి కంటిలో శుక్లాలు వల్ల అంధత్వం ఉన్నట్లు గుర్తించారు. 20 మందికి కళ్లజోళ్లకు సిఫార్సు చేశారు. మిగిలిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎమ్ కృష్ణ వేణి, సీహెచ్‌వో అనూష, ఆశా కార్యకర్తలు పి.కల్యాణి, టి. నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దళిత రక్షణ యాత్రను విజయవంతం చేయాలి

సాక్షి, భీమవరం: దళితపేటల అభివృద్ధి సామాజిక న్యాయం కోసం చేపట్టిన దళిత రక్షణ యాత్రను విజయవంతం చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కె క్రాంతి బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం భీమవరంలో ఏర్పాటు చేసిన కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్త జిల్లా కమిటీ విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగంలో దళిత బలహీన వర్గాలకు ఉపయోగపడే హక్కులను కాలరాస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను నిరసిస్తూ ఈ నెల 29న విజయవాడలో జరిగే మహా ధర్నాకు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలను తరలించాలన్నారు. బాతిరెడ్డి జార్జి, బత్తుల విజయకుమార్, కప్పల రత్నంరాజు, కె.సోమరాజు, బల్ల చిన వీరభద్రరావు పాల్గొన్నారు.

కోడిపందేల స్థావరంపై దాడి

ఉండి: రెండు మండలాల పోలీసులతో దోబూచులాడిన కోడి పందేలు వేసే వారు గురువారం పోలీసులకు పట్టుబడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉండి మండలం పాందువ్వలో నిర్వహిస్తున్న కోడిపందేలపై ఉండి, గణపవరం పోలీసులు సంయుక్తంగా దాడి చేసి నిర్వాహకులను పట్టుకున్నారు. ఈ దాడిలో 8 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.51,300 నగదు,42 మోటార్ సైకిళ్లు, 8 కోళ్లు స్వాధీనం చేసుకుని వారిపై ఎస్సై కె.గంగాధరరావు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కట్నం వేధింపుల కేసు

సాక్షి, భీమవరం: ప్రేమ వివాహం చేసుకున్న తన భర్త చిన్నా రెడ్డి ఇప్పుడు కట్నం తీసుకురమ్మని వేధిస్తున్నట్లు కె.దుర్గ ఫిర్యాదు చేయగా ఎస్సై ఎం.వెంకటేశ్వరరావు కేసు నమోదు చేశారు. వీరికి ఇద్దరు సంతానం ఉన్నారన్నారు. మద్యానికి బానిస అయ్యాడని, అనుమానిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

మట్టి విగ్రహాల తయారీపై అవగాహన

ఆకివీడు: పండుగలు పర్యావరణానికి ముప్పు కలిగే విధంగా మారుతున్నాయని ఉప విద్యాశాఖాధికారి శ్రీరామ్ ఆవేదన వ్యక్తంచేశారు. వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా మండలంలోని చెరుకుమిల్లి జెడ్పీ స్కూల్‌లో ఎకో వినాయక విగ్రహాల తయారీ విధానంపై గురువారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం జెడ్‌వీ సత్యనారాయణ, ఎంఈఓ ఎ.రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణలో జాగ్రత్తలు అవసరం



రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న హరేరామ్

సాక్షి, భీమవరం: ధాన్యం సేకరణలో రైతులు ఇబ్బందులు పడే విధంగా కాకుండా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ కోరింది. భీమవరంలో గురువారం రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జుత్తిగ నర్సింహామూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి ఆకుల హరేరామ్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఎటువంటి ఆటంకాలు రాకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. రాష్ట్ర కొబ్బరి రైతుల సదస్సు గోకవరంలో జరుగుతుందని దీనికి కొబ్బరి రైతులందరూ తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు చింతకాయల బాబురావు, కిలారి తవిటి నాయుడు, సహాయ కార్యదర్శి తూటే మార్టిన్ లూథర్ పాల్గొన్నారు.